# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.27.07.2017.**

## <u>షాపు షట్టర్ తాళం పగులగొట్టి నేరానికి పాల్పడిన పాత నేరస్తుడు అరెస్ట్</u>

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.27.07.2017న సి.సి.యస్ పోలీసు వారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, పాయకాపురం పైపులరోడ్డు వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో 2017 జులై నెలలో రాత్రి సమయంలో కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధి వణుకూరు రోడ్డులో ఉన్న ఒక షాపు షట్టర్ తాళం పగులగొట్టి కొంత నగదుతో పాటు సిగరెట్ పెట్టెలు దొంగిలించిన పాత నేరస్థుడిగా వెల్లడి కావడంతో అతన్ని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి కొంత నగదు మరియు సిగరెట్ పెట్టెలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

అజిత్‌సింగ్ నగర్‌కు చెందిన పిన్నబోయిన కోటేశ్వరరావు (49)కు వంటమేస్త్రిగా పని చేస్తాడు. సుమారు 4 సంవత్సరాల క్రితం ఇతని భార్య వేరుపడి వెళ్ళిపోయింది. చెడు వ్యసనాలకు అలవాటుపడిన కోటేశ్వరరావు ఖర్చుల కోసం చిన్న వయసు నుండే చిల్లర నేరాలు చేయడం ప్రారంభించాడు. నిందితుడిపై గతంలో విజయవాడ, గుంటూరు, నూజివీడు తదితర ప్రాంతాల్లో సుమారు 25కు పైగా కేసులు ఉండగా 2016 సం॥లో నున్న పోలీస్‌స్టేషన్‌లో రేప్ కేసు నమోదు కాగా ఆ కేసులు జైలుకు వెళ్ళడం జరిగింది. ఈ మధ్య కాలంలో బెయిల్‌పై బయటకు వచ్చిన కోటేశ్వరరావు పాత నేర ప్రవృత్తిని వదలకుండా విచారణలో 2017 జులై నెలలో రాత్రి సమయంలో కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధి వణుకూరు రోడ్డులో ఉన్న ఒక షాపు తాళం పగులగొట్టి కొంత నగదుతో పాటు సిగరెట్ పెట్టెలు దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో సి.సి.యస్ పోలీసు వారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు ది.27.07.2017న నిందితుడిని అరెస్ట్ చేసి, కొంత నగదు మరియు సిగరెట్ పెట్టెలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --